క్లుప్తంగా

చెంచుగూడెంలో మెడికల్ క్యాంప్



చెంచులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

శ్రీశైలం: క్షేత్ర పరిధిలోని మేకలబండ చెంచుగూడెంలోని కమ్యూనిటి హాల్‌లో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ నరసింహులు, ఆ శాఖ సిబ్బంది ఠాగుర్ ఆధ్వర్యంలో బుధవారం మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఇందులో పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సోమశేఖరయ్య గర్భిణులు, బాలింతలు, పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులను అటవీశాఖ వారు ఉచితంగా అందజేశారు.

కేజీ రోడ్డుపై ట్రాఫిక్ జామ్

పాములపాడు: మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో ఓ ట్రిప్పర్ నిలిచిపోయింది. సెల్ఫ్ లేకపోవడంతో దాదాపు 20 నిమిషాల వరకు వాహనం కదలలేదు. ప్రధాన రహదారి కావడం, రోడ్డు సెంటరులో వాహనం నిలిచిపోవడంతో ఇతర వాహనాలు ఎక్కడివక్కడ నిలిచిపోయాయి. ఓ లారీ డ్రైవర్ వెనుక వైపు నుంచి ట్రిప్పర్‌ను లారీతో మందకు నెట్టగా ట్రిప్పర్ స్టార్ట్ అయ్యింది. వాహనాలు రాకపోకలు సాగాయి.

నీటి సమస్య పరిష్కారం



బోరు తవ్వకానికి భూమిపూజ చేస్తున్న ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు

వెలుగోడు: శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి చొరవతో వడ్డేపేటలో ఎన్నో ఏళ్లుగా ఉన్న మంచినీటి సమస్యకు పరిష్కారం లభించింది. ఇటీవల ఎమ్మెల్యే జమ్మినగర్‌లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పర్యటించారు. ఈ సందర్భంగా వడ్డేపేటలో మంచి నీటి కొరతను స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఇందుకు స్పందించిన ఆయన వెంటనే బోరు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ మేరకు బుధవారం జమ్మినగర్ లోని వడ్డేపేటలో అధికారులు నూతన బోరు వేయించారు. బోరు పనులను ఎంపీపీ లాలం రమేష్, సర్పంచ్ వేల్పుల జైపాల్, వైస్ ఎంపీపీ శంకర్ నాయక్, వైఎస్సార్‌సీపీ నాయకులు ఇలియాస్ ఖాన్, రామ్మోహన్ రెడ్డి, షంషీర్, బాషా, తెలుగు రమణ, ఖాదర్ వలీ, తదితరులు పరిశీలించారు.

మహానందీశ్వరుడి సన్నిధిలో ఒంగోలు జడ్జి



న్యాయమూర్తిని సన్మానిస్తున్న దృశ్యం

మహానంది: ఒంగోలు ఎనిమిదో అదనపు జిల్లా న్యాయమూర్తి అమ్మణ్ణరాజ సతీసమేతంగా బుధవారం మహానంది వచ్చారు. ఆలయ సూపరింటెండెంట్ అంబటి శశిధర్‌రెడ్డి వారికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు శ్రీ కామేశ్వరీదేవి, మహానందీశ్వరస్వామివార్లను దర్శించుకుని పూజలు చేపట్టారు. పూజల అనంతరం స్థానిక అలంకార మండపంలో న్యాయమూర్తి అమ్మణ్ణరాజ దంపతులకు స్వామివారి శేషవస్త్రాలు, ప్రసాదాలు అందించి వేదాశీర్వచనం చేశారు.

'జగనన్నే మా భవిష్యత్తు' లో భాగస్వాములవుదాం



కిట్లను అందజేస్తున్న జేసీఎస్ కన్వీనర్

వెలుగోడు: ఈ నెల 7 నుంచి 20 వరకు నిర్వహించే 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, గృహ సారథులు భాగస్వాములు కావాలని జేసీఎస్ మండల కన్వీనర్ దేశం తిరుపంరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు అంబాల ప్రభాకర్‌రెడ్డి, ఎంపీపీ లాలం రమేష్ పిలుపునిచ్చారు. బుధవారం వైఎస్సార్‌సీపీ నాయకులు, జేసీఎస్ సభ్యులు మోతుకూరు, వెలుగోడు -1వ సచివాలయం పరిధిలోని గృహ సారథులు, పార్టీ నేతలతో సమావేశం ఏర్పాటు చేశారు. వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు ఇలియాస్ ఖాన్, నాయకులు నాగేశ్వర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, రామ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇరువర్గాల ఘర్షణ

శ్రీశైలం: సున్నిపెంటలోని రిక్షా కాలనీలో గురువారం రాత్రి స్థలం విషయంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకోగా కాలనీకి చెందిన మల్లికార్జునతో పాటు ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయని సీఐ దివాకర్‌రెడ్డి, టూ టౌన్ ఎస్‌ఐ గంగయ్య యాదవ్ తెలిపారు. విరి ఫిర్యాదు మేరకు మహేష్ వర్గానికి చెందిన వారిపై కేసు నమోదు చేశామన్నారు. అదేవిధంగా మహేష్ వర్గీయులు కూడా మల్లికార్జున వర్గీయులపై ఫిర్యాదు చేశారన్నారు. కేసు నమోదు చేసుకుని విచారణ చేపడుతున్నామన్నారు.








స్వామివారి దర్శనానికి భక్షాల బండ్లతో తరలివచ్చిన రైతులు, స్వామివారికి బియ్యం, బ్యాళ్లు, భక్షాలు సమర్పిస్తున్న భక్తులు, రథోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే తొగురు ఆర్థర్, డాక్టర్ మల్లికార్జునరెడ్డి

రమణీయం.. లక్ష్మీరంగనాథుడి రథోత్సవం



రథంపై స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని ఆశీనులు గావిస్తున్న భక్తులు

తర్తూరు శ్రీలక్ష్మీరంగనాథుని బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఎనిమిదో రోజైన బుధవారం రథోత్సవం వైభవంగా సాగింది. స్వామివారిని దర్శించుకునేందుకు వేలాది మంది భక్తులు తరలివచ్చారు. ఇంటిఇలవేల్పుగా కొలిచేవారు, చుట్టుపక్కల గ్రామాల్లోని రైతులు భక్షాలబండ్లతో వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. రథోత్సవానికి భక్తులు భక్షాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులు వారి పొలాల్లో పండించిన బియ్యం, బ్యాళ్లు, కందులు, మినుములు తదతర పంటల ధాన్యాలను తెచ్చిస్వామివారికి సమర్పించారు. —జూపాడుబంగ్లా



అభయహస్తంతో భక్తులను ఆశీర్వదిస్తున్న శ్రీలక్ష్మీదేవి అమ్మవారు





భక్తులకు ప్రసాదం, నోము దారాలు విక్రయిస్తున్న దృశ్యం, రథానికి బలిహారతి ఇస్తున్న కుమ్మరులు

తీర్థ క్షేత్రాల కలయిక మహానంది



చాగంటితో చైర్మన్, ఈఓ, పండితులు

మహానంది: తీర్థక్షేత్రాల కలయిక మహానంది ఆలయం అని, మానవజీవితంలో ఒకసారైనా మహానంది క్షేత్రాన్ని సందర్శించాలని బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు అన్నారు. మహానంది దేవస్థానం వేదపండితులు రవిశంకర అవధాని ఆహ్వానం మేరకు ఆయన బుధవారం మహానందికి వచ్చారు. ట్రస్ట్‌బోర్డు చైర్మన్ కొమ్మా మహేశ్వరరెడ్డి, ఈఓ కాపు చంద్రశేఖర్‌రెడ్డి, పండితులు, అర్చకులు ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం శ్రీ కామేశ్వరీదేవి, మహానందీశ్వరస్వామివార్లను దర్శించుకుని అభిషేకం, కుంకుమార్చన పూజలు చేపట్టారు. అనంతరం ఆయనను స్థానిక అలంకార మండపంలో వేదపండితులు ఆశీర్వదించి స్వామివారి మెమంటో అందించి సత్కరించారు. చాగంటి కోటేశ్వరరావు మాట్లాడుతూ సాక్షాత్తు నందీశ్వరుడే శివుడి కోసం తపస్సు చేసిన పుణ్యస్థలం మహానంది అన్నారు. స్వయంభువుగా మహానందీశ్వరుడు, గంగాదేవి వెలిసిన ఈ క్షేత్రాన్ని ప్రతి ఒక్కరూ ఒకసారైనా దర్శించుకుంటే ఎంతో పుణ్యఫలం అన్నారు. ఏకకాలంలో ఒకేచోట తీర్థక్షేత్రాల కలయిక ఉండటం అద్భుతమన్నారు.

సంచార పశువైద్య సేవలు సద్వినియోగం చేసుకోండి

పగిడ్యాల: పశువులకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన డాక్టర్ వైఎస్సార్ పశువైద్య సంచార వాహనం సేవలను సద్వినియోగం చేసుకోవాలని జూపాడుబంగ్లా పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ రామాంజినాయక్ కోరారు. పగిడ్యాలలో అగ్నిప్రమాదానికి గురై గాయాల బారినపడిన తెలుగు శేఖర్‌కు చెందిన పశువులను బుధవారం పరిశీలించి వైద్యసేవలు అందించారు. ఆధునిక సదుపాయాలతో గ్రామీణ ప్రాంతాల్లోని పశువులకు వైద్యం అందించడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం 1962 సంచార వాహనాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు.

శ్రీశైలాంబకు కన్నడిగుల ధూపనీరాజనం

శ్రీశైలం: శ్రీశైల శ్రీభ్రమరాంబాదేవిని ఆడపడుచుగా భావించే కన్నడిగులు బుధవారం గంగాధర మండపం వద్ద గుగ్గిలం, ధవనం, కర్పూరంతో అమ్మవారికి ధూపనీరాజనం సమర్పించారు. శ్రీభ్రమరాంబా మల్లికార్జునస్వామివార్లకు ఉగాది రోజున పసుపు, కుంకుమ, గాజులు, మెట్టెలు, తాళిబొట్టు, పట్టుచీర తదితర వస్తువులతో సారెను సమర్పిస్తారు. ఆ తర్వాత వచ్చే పౌర్ణమి రోజున మళ్లీ శ్రీశైలానికి కావళ్లతో చేరుకుని వాటికి పూజలు చేసి అమ్మవారికి దిష్టి తగలకుండా ఉండేందుకు గుగ్గిలం, ధవనం, కర్పూరంతో ధూపనీరాజనం సమర్పించి వచ్చిన సుగంధ పొగను చాటలతో విసురుతారు. ఆ పొగ అమ్మవారి గుడికి చేరి అమ్మవారికి దిష్టిని పోగొడుతుందని కన్నడిగుల విశ్వాసం. కర్ణాటక, మహారాష్ట్రాల నుంచి సుమారు 20 వేల మందికి పైగా భక్తులు తరలివచ్చారు.

జ్వాలావీరభద్రస్వామికి విశేషపూజలు



గంగాధర మండపం వద్ద ధూపనీరాజనం చేస్తున్న కన్నడిగులు

శ్రీశైల మహాక్షేత్రంలో లోకకల్యాణార్థమై బుధవారం సాయంత్రం సాక్షిగణపతి స్వామికి, జ్వాలా వీరభద్రస్వామికి విశేష పూజలు నిర్వహించారు.

అమ్మవారికి పల్లకీ సేవ

శ్రీభ్రమరాంబామల్లికార్జున స్వామివార్ల ఉత్సవమూర్తులకు బుధవారం శుద్ధ పౌర్ణమి సందర్భంగా అమ్మవారి ఆలయ ప్రాంగణంలో పల్లకీ సేవ నిర్వహించారు. ముందుగా ప్రత్యేకంగా అలంకరించిన పల్లకీలో ఉత్సవమూర్తులు ఆశీనులుగావించి వేద మంత్రోచ్చారణల నడుమ ప్రత్యేక పూజలు చేసి, మేళతాళాలతో ఆలయ ప్రదక్షిణ చేశారు.

భ్రామరికి లక్షకుంకుమార్చన

శ్రీశైలంటెంపుల్: శ్రీశైలశ్రీభ్రమరాంబాదేవికి పౌర్ణమి సందర్భంగా లక్షకుంకుమార్చన పూజలను నిర్వహించారు. లక్షకుంకుమార్చన పూజలో భక్తుల పరోక్ష సేవగా పాల్గొనేందుకు దేవస్థానం అవకాశం కల్పించింది. లక్ష కుంకుమార్చన పూజలో భాగంగా అర్చకులు, వేదపండితులు ముందుగా పూజా సంకల్పాన్ని పఠించారు. కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతి పూజను నిర్వహించారు. అనంతరం లక్షకుంకుమార్చనను జరిపించారు. పరోక్ష సేవకు భక్తులు ఆన్‌లైన్ ద్వారా రూ.1016లు చెల్లించాల్సి ఉంటుంది.

మల్లన్న సేవలో మంత్రి అంబటి

శ్రీశైలం: శ్రీశైలశ్రీభ్రమరాంబామల్లికార్జునస్వామివార్లను రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి అంబటి రాంబాబు కుటుంబ సమేతంగా బుధవారం దర్శించుకున్నారు. ప్రధానాలయ రాజగోపురం వద్ద ఈఓ ఎస్ లవన్న, అర్చకులు, అధికారులు ఆలయమర్యాదలతో వారికి స్వాగతం పలికారు. స్వామిఅమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఆ తర్వాత అమ్మవారి ఆశీర్వచన మండపంలో ఈఓ మంత్రి అంబటి దంపతులకు దేవస్థానం తరపున స్వామివార్ల శేషవస్త్రాలు, లడ్డూప్రసాదాలు, స్వామివార్ల జ్ఞాపికను అందజేశారు. అనంతరం శ్రీశైలం ఆనకట్టను, మొదటి జలవిద్యుత్ కేంద్రాన్ని సందర్శించారు.



మంత్రి అంబటి రాంబాబు దంపతులకు స్వామి అమ్మవార్ల జ్ఞాపికను అందజేస్తున్న ఈఓ లవన్న

ఆయన వెంట నీటి పారుదల శాఖ సీఈ కబీర్‌బాషా, ఈఈ గంగాధర రెడ్డి, డీఈలు ఉన్నారు.

ఘనంగా బాబు జగ్జీవన్‌రామ్ జయంతి



శ్రీశైలంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఐటీడీఏ పీఓ రవీంద్రారెడ్డి



నివాళులర్పిస్తున్న నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ సుధాకర్‌రెడ్డి

సాక్షి నెట్‌వర్క్ : నందికొట్కూరు, శ్రీశైలం నియోజవర్గాల్లో బుధవారం బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. నందికొట్కూరులోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే తొగురు ఆర్థర్, మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ సుధాకర్‌రెడ్డి అయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. జూపాడుబంగ్లాలో తహసీల్దార్ పుల్లయ్యయాదవ్, ఎంపీటీసీ కృపాకర్, పగిడ్యాల మండలంలోని పలు గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్టపోగు విజయుడు ఆధ్వర్యంలో ,మిడుతూరులో ఎంపీడీఓ జీఎస్ఎస్‌రెడ్డి, తహసీల్దార్ సిరాజుద్దీన్ ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కొత్తపల్లిలో ఎంపీడీఓ మేరీ, శ్రీశైలం ఐటీడీఏ ప్రాంగణంలో ఐటీడీఏ పీఓ రవీంద్రారెడ్డి, ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఆసియా మారూఫ్, కమిషనర్ శ్రీనివాసరావు , సీపీఎం కార్యాలయంలో పట్టణ కార్యదర్శి వెంకటేశ్వర్లు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. సున్నిపెంటలోని ఎమ్మార్పీఎస్ భవనంలో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి, పొట్టి శ్రీరాములు యునివర్సిటీ డీన్ శ్రీనివాసరావు, ప్రభుత్వ వైద్యశాల డాక్టర్ ఆనందరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలు వివరించాలి

ఆత్మకూరు: సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆసియా మారూఫ్, జేసీఎస్ కన్వీనర్ సుల్తాన్ అన్నారు. అలాగే టీడీపీ పాలనలో జరిగిన నష్టాన్ని వివరించాలని సూచించారు. బుధవారం పట్టణంలోని కొత్తపేట సచివాలయంలో సచివాలయ మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని వడ్లరామాపురం, నల్లకాల్వ, సిద్దాపురం, బాపనంతపురం గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు రాజమోహన్‌రెడ్డి ,జేసీఎస్ కన్వీనర్ కురుకుంద శంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు.



కిట్లను పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ ఆసియమారూఫ్, కౌన్సిలర్లు

రైతు పక్షపాతి ముఖ్యమంత్రి వైఎస్ జగన్



ఎమ్మెల్యే శిల్పా సమక్షంలో పార్టీలో చేరుతున్న సంతజూటూరు గ్రామస్తులు

బండిఆత్మకూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రైతు పక్షపాతి అని ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి అన్నారు. బుధవారం సంతజూటూరు, బండిఆత్మకూరులో వివిధ కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. బండిఆత్మకూరులోని వీవర్స్ కాలనీలో రూ.కోటితో నిర్మిస్తున్న డ్రైనేజీ పనుల గురించి అధికారులతో చర్చించారు. సంతజూటూరు గ్రామంలో రాష్ట్ర స్థాయి బండలాగుడు పోటీలను ప్రారంభించారు. బండిఆత్మకూరులో జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాల పోస్టర్లను విడుదల చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి నాణ్యమైన విత్తనాలను, పురుగు మందులను అందిస్తున్నారన్నారు. దళారీ వ్యవస్థను నిర్మూలించడానికి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి పంటకు గిట్టుబాటు ధర కల్పించారన్నారు.

ఈ నెల 25 వరకు తెలుగుగంగకు నీరు

ఈ నెల 25వ తేదీ వరకు తెలుగుగంగ కాల్వ కింద సాగునీరు విడుదల చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ నెల 7 నుంచి 20 రోజుల వరకు మా నమ్మకం నువ్వే జగనన్న , జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. వార్డు మెంబర్ల నుంచి జిల్లా పరిషత్ చైర్మన్ పదవుల్లో ఉన్న వారు కూడా ప్రతి గడపకు వెళ్లి సంక్షేమ పథకాల గురించి వివరిస్తారని తెలిపారు. సచివాలయ కన్వీనర్లు, వలంటీర్ల, గృహసారథులు సమష్టిగా ప్రజల వద్దకు వెళ్లి గత ప్రభుత్వానికి, ఈ ప్రభుత్వానికి తేడాను వివరించాలన్నారు. ఈ నెల 7న ఎ.కోడూరు గ్రామంలో ఈ కార్యక్రమం ప్రారంభమతుందని చెప్పారు. కార్యక్రమంలో శిల్పా భువనేశ్వరరెడ్డి, ఎంపీపీ దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి, మాజీ సర్పంచి రాజం రెడ్డి సుజాతమ్మ, మాజీ ఎంపీపీ దేసు వెంకటరామిరెడ్డి, ఉప సర్పంచి అవుటాల నాగేశ్వరరెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యుడు ఉస్మాన్‌బాషా, వార్డు మెంబరు మురళీబాబు, పీఎంసీ చైర్మెన్ రామచంద్రారెడ్డి, శివ, పెద్ద లింగమయ్య పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక: సంతజూటూరు గ్రామంలో బుధవారం ఎమ్మెల్యే శిల్పాచక్రపాణిరెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి గ్రామస్తులు భారీగా చేరారు. గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు శివశంకర్ ఆధ్వర్యంలో టీడీపీ నాయకుడు కృష్ణారెడ్డితో సహా సుమారు 30 కుటుంబాలు పార్టీలో చేరాయి.

మహిళల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

- వైఎస్సార్ ఆసరా సంబరాల్లో ఎమ్మెల్యే ఆర్థర్
- సీఎం చిత్రపటానికి పాలాభిషేకం
- లబ్ధిదారులకు మెగా చెక్ పంపిణీ
- అత్యధిక సంఖ్యలో హాజరైన పొదుపు మహిళలు

పాములపాడు: రాష్టర వ్యాప్తంగా ప్రతి మహిళా ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే తొగురు ఆర్థర్ అన్నారు. బుధవారం స్థానిక ఏఎస్ఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో వైఎస్సార్ ఆసరా 3వ విడత సంబరాలు నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మహిళలు అభివృద్ధి సాధిస్తేనే కుటుంబం, సమాజం బాగుంటుందన్నారు. అందుకనుగుణంగానే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళలకు ప్రతి సంక్షేమ పథకంలోనూ పెద్ద పీట వేస్తున్నారని తెలిపారు. పాదయాత్ర సమయంలో పొదుపు మహిళల ఇబ్బందులు తెలుసుకొని, రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చిన మాటను గుర్తు చేశారు. అదే క్రమంలో హామీలన్నీ నెరవేరుస్తూ పొదుపు మహిళల మోమున చిరునవ్వు పూయించేలా పాలన సాగిస్తున్నారన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో రెండున్నర సంవత్సరంలోనే 98శాతం అమలు చేసి అందరిచే శభాష్ అనిపించుకుంటున్నారని కొనియాడారు. అనంతరం మండలంలో 768 పొదుపు గ్రూపులకు రూ.4,93,78,247 మెగా చెక్కును పొదుపు మహిళలకు అందజేశారు. అంతకు మునుపు ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. పొదుపు మహిళలు కార్యక్రమానికి అంచనాకు మించి అత్యధిక సంఖ్యలో హాజరుకావడంతో సమీయానికి కింద స్థలం సరిపోకపోవడంతో చెట్ల క్రింద ఏర్పాటు చేసిన షల్లపై సమావేశం ముగిసే వరకు కూర్చున్నారు. అంతకు మునుపు బాబు జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి



పొదుపుమహిళలకు మెగా చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే తొగురు ఆర్థర్

నివాళులర్పించారు. మహనీయుల జీవిత చరిత్రలు తెలుసుకొని వారి అడుగు జాడల్లో నడవాలని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక శాఖ డైరెక్టర్ లక్ష్మి ఎంపీపీ తొగురు సరోజినీ వర్ధినియ, ఎంపీడీఓ సుమిత్రమ్మ, డిప్యూటీ తహసీల్దార్ వెంకట రమణ, వైస్ ఎంపీపీ కొండా వరలక్ష్మి, సొసైటీ చైర్మన్లు చౌడయ్య, ఎల్వీ రమణారెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు ముర్తుజావలి, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి

నందికొట్కూరు: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే ఆర్థర్ తెలిపారు. బుధవారం పట్టణంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 7 నుంచి 20వ తేదీ వరకు జగనన్ననే మా భవిష్యత్తు కార్యక్రమం ద్వారా గత ప్రభుత్వ పథకాలేవి, ఈ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై విస్తృతంగా ప్రచారం చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ నెల 6న మండల స్థాయి, పట్టణ స్థాయి జేసీఎస్ మండల ఇన్‌చార్జీలు, పార్టీ స్థానిక ముఖ్య నాయకులందరినీ కలుపుకుని పోస్టర్లను విడుదల చేస్తామని చెప్పారు. గృహ రథసారథులు, సచివాలయం కన్వీనర్లలతో సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశంలో ఉర్దూ అకాడమి రాష్ట్ర డైరెక్టర్ అబ్దుల్ షుకూర్, హౌసింగ్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ రమాదేవి, సింగిల్ విండో చైర్మన్ హుసేనయ్య, కౌన్సిలర్లు దర్గారెడ్డి, జాకీర్ హుసేన్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు రమణ, వైఎస్సార్‌సీపీ నాయకులు డాక్టర్ వనజ, రాజు, చిట్టిరెడ్డి, మహేష్ పాల్గొన్నారు.